# నవమినాటి వెన్నెల నేను.. దశమినాటి జాబిలి నీవు..

**చిత్రం: శివరంజని (1978)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: రమేష్ నాయుడు**

---

**పల్లవి:**

నవమినాటి వెన్నెల నేను..

దశమినాటి జాబిలి నీవు..

కలుసుకున్న ప్రతిరేయీ..

కార్తీక పున్నమి రేయి॥

నవమినాటి వెన్నెల నేను..

దశమినాటి జాబిలి నీవు..

కలుసుకున్న ప్రతిరేయీ..

కార్తీక పున్నమి రేయి॥

నవమినాటి వెన్నెల నేను..

దశమినాటి జాబిలి నీవు॥

**చరణం 1:**

నీ.. వయసే వసంత ఋతువై.. నీ మనసే జీవన మధువై..

నీ వయసే వసంత ఋతువై.. నీ మనసే జీవన మధువై..

నీ పెదవే నా పల్లవిగా.. నీ నగవే సిగమల్లికగా..

చెరిసగమై.. ఏ సగమేదో మరచిన మన తొలి కలయికలో.. ఓ ఓ ఓ..

నవమినాటి వెన్నెల నేను..

దశమినాటి జాబిలి నీవు..

కలుసుకున్న ప్రతిరేయీ..

కార్తీక పున్నమి రేయి!!

నవమినాటి వెన్నెల నేను..

దశమినాటి జాబిలి నీవు!!

## చరణం 2:

నీ.. ఒడిలో వలపును నేనై.. నీ గుడిలో వెలుగే నేనై..

నీ ఒడిలో వలపును నేనై.. నీ గుడిలో వెలుగే నేనై..

అందాలే నీ హారతిగా.. అందించే నా పార్వతిగా..

మనమొకటై.. రసజగమేలే సరస మధుర సంగమ గీతికలో.. ఓ ఓ ఓ..

నవమినాటి వెన్నెల నేను..

దశమినాటి జాబిలి నీవు..

కలుసుకున్న ప్రతిరేయీ..

కార్తీక పున్నమి రేయి!!

నవమినాటి వెన్నెల నేను..

దశమినాటి జాబిలి నీవు!!